క్లుప్తంగా

9న చలో హైదరాబాద్

కామారెడ్డి అర్బన్: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఈనెల 9న నిర్వహించే ఛలో హైదరాబాద్ సభకు బహుజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ కోరారు. శనివారం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. నాయకులు తమ్మడి స్వామి, దుంపల సురేష్, గడ్డం అరవింద్, నవీన్ పాల్గొన్నారు.

లారీ తనిఖీ



నస్రుల్లాబాద్: మండల కేంద్రం మీదుగా వెళ్తున్న అనుమానిత లారీని శనివారం సివిల్ సప్లయి డీటీ సత్యనారాయణ తనిఖీ చేశారు. పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు అనుమానించి తనిఖీ చేయగా అందులో నూకలు ఉన్నాయి. దీంతో వివరాలు తెలుసుకుని వదిలేశారు.

మొక్కలు నాటాలి



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవి శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఎంపీవో ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ రికార్డుల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలం బ్రాహ్మణపల్లిలో జీపీ రికార్డులను ఎంపీవో ప్రకాశ్ శనివారం పరిశీలించారు. అనంతరం నర్సరీ, ప్రకృతి వనాన్ని తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శంకర్ ఉన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం సర్పంచులు యువకులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా క్రీడా సామగ్రిని ప్రభుత్వం సరఫరా చేసింది. ఈ మేరకు వచ్చిన పరికరాలను సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు యువకులకు అందజేశారు.

అందుబాటులో శనగ విత్తనాలు

గాంధారి: గాంధారి సహకార సంఘంలో శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని విండో కార్యదర్శి మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 25 కిలోల బస్తాకు రూ.1865 చెల్లించి తీసుకోవాలని సూచించారు. విత్తనాలపై ఎలాంటి రాయితీ లేదన్నారు.

జయశంకర్‌కు నివాళి



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి కలెక్టరేట్ సమీపంలోని జయశంకర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నెలకొల్పి పదేళ్లు అవుతున్న సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల అనంతరాములు, ఎ రమణరావు, జగదీష్‌యాదవ్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సీఎం అల్పాహారం' పరిశీలన

రామారెడ్డి: మండలంలోని ఇసన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం అల్పాహారం పథకాన్ని శనివారం డీఈవో రాజు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతుల గురించి ఆరా తీశారు. హెచ్‌ఎం బాలకిషన్ ఉన్నారు.

విద్యార్థులకు పోటీలు



కామారెడ్డిటౌన్: బీఎస్ఎన్ఎల్ ఫార్మేషన్ డే సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో ఎస్పీఆర్ స్కూల్ విద్యార్థి సియి శాన్విక్ మొదటి బహుమతి సాధించారు. బీఎస్ఎన్ఎల్ డీఈ సురేందర్, ఎస్‌డీఈ శంకర్, ఎస్పీఆర్ కరస్పాండెంట్ కొమిరెడ్డి మారుతి తదితరులున్నారు.

ఆశావర్కర్ల రాస్తారోకో



పిట్లంలో..



ఎల్లారెడ్డిలో రాస్తారోకో చేస్తున్న ఆశావర్కర్లు

సాక్షి, నెట్‌వర్క్: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రాల్లో ఆశావర్కర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న తమను ఆదుకోవాలని కోరారు.



బాన్సువాడలో..



తాడ్వాయిలో..



భిక్కనూరులో..

పనులు వేగవంతం చేయాలి

బిచ్కుంద: మండల కేంద్రంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులను శనివారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. డ్రెయినేజీ, విద్యుత పనులు త్వరగా పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. రోడ్డులో ఇళ్లు కోల్పోతున్న బాధితులు ఆందోళన చెందవద్దని, గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మజూరు చేసి ప్లాట్లు ఇస్తామన్నారు. సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలు, నాయకులు రాజు, వెంటక్‌రావు ఉన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నిధులు మంజూరు చేయాలని వినతి





మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీఎన్‌జీవోలు, లబాన్ లంబాడీల రాష్ట్ర అధ్యక్షుడు తాన్‌సింగ్

కామారెడ్డిఅర్బన్: కలెక్టరేట్ ప్రాంగణంలో తమకు కేటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శనివారం కామారెడ్డి పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం ప్రతినిధులు సంతోష్‌కుమార్, దేవేందర్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి

కామారెడ్డి టౌన్: లబాన్ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని లబాన్ లంబాడీల రాష్ట్ర అధ్యక్షుడు తాన్‌సింగ్ శనివారం మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. లబానా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు బంతిలాల్ తదితరులున్నారు.

పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలి

లింగంపేట: రైతులు పండ్ల తోటలపై దృష్టి సారించేలా చూడాలని ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఐదు ఎకరాల్లో పండ్ల తోటలు పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పొలం గట్లపై కొబ్బరి, మామిడి చెట్లు పెంచాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపల చెరువులు ఏర్పాటు చేసుకోవడానికి వీలుందన్నారు. గ్రామాల్లో కొత్త పనులు గుర్తించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు సీసీ చార్జిలు, విద్యుత్ బాకాయిలు ట్రాన్స్‌కోకు చెల్లించాలన్నారు. ఎంపీవో ప్రభాకరచారి, కార్యదర్శులు, ఏపీవో, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి

బతుకమ్మ చీరల పంపిణీ



ఇస్రోజీవాడిలో పంపిణీ చేస్తున్న నాయకులు



ముగ్దుంపూర్‌లో..

కామారెడ్డిరూరల్/మద్నూర్/నిజాంసాగర్: జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పలు గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి పథకం వరంలాంటిదన్నారు. బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, శివాజీ పటేల్, కపిల్‌పటేల్, రవిపటేల్ తదితరులు ఉన్నారు.

చేపపిల్లల విడుదల



గాంధారి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామ పెద్ద చెరువులో శనివారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిరాజు ఆధ్వర్యంలో చేపపిల్లలను వదిలారు. ఆయన మాట్లాడుతు ముదిరాజుల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ వంద శాతం రాయితీతో చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారన్నారు.

బురదలో కూర్చుని నిరసన



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్‌లో బురదమయంగా ఉన్న రోడ్డును బాగు చేయాలని శనివారం యూత్ ఫోరం సభ్యులు బురదలో కూర్చుని నిరసన తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందన్నారు. జుక్కల్ అభివృద్ధితో పాటు రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. గైక్వాడ్ విఠల్, అయిల్వార్ మారుతి, సాయికర్ణ, జాదవ్, బిర్‌దర్ మారుతి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

జవాన్‌కు సన్మానం



మద్నూర్: మండలంలోని దన్నూర్‌కు చెందిన దేవ్‌కత్తే నవీన్‌కుమార్, మొగా గ్రామానికి చెందిన సతీష్‌గౌడ్‌కు ఆర్మీ అగ్నివీర్ జవాన్‌లుగా ఉద్యోగం రావడంతో గ్రామస్తులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఎంపీటీసీ యాదవ్ రావ్‌పటేల్, దేవిదాస్ పటేల్, అడ్వకేట్ శివాజీ, హన్మంత్‌రావు, వెంకట్‌రావు, గజానంద్, సంతోష్, సంజు, గణేష్, అభి, శివాజీ తదితరులున్నారు.

సమాచారం..

నేడు వీరాపూర్‌కు స్పీకర్ పోచారం

బాన్సువాడ: బీర్కూర్ మండలం వీరాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ తెలిపారు. పంచాయతీ భవనంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని, గోసంగి సంఘ భవనం స్పీకర్ ప్రారంభిస్తారని అన్నారు.

బిచ్కుందకు ఎమ్మెల్యే సింధే

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారని పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రావు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు ప్రభుత్వ విప్ పర్యటన

బీబీపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపన పనులను ప్రారంభించడానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

స.హ. చట్టం వజ్రాయుధం లాంటిది

సదాశివనగర్: పేద ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని స. హ. చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స.హ చట్టం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు లలిత, భాటియా, నీలంరెడ్డి, షేక్ ఖాసీం పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలను పొందవచ్చని స.హ. చట్టం పరిరక్షణ కమిటీ నాయకులు లెగ్గెల రాజు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించారు. లింగమయ్య తదితరులున్నారు.



సదాశివనగర్‌లో అవగాహన కల్పిస్తున్న సలీం

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని సీఎస్ఐ జీవనికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం స.హ చట్టంపై అవగాహన కల్పించారు. స.హ చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం, ప్రతినిధులు ఎంబీ భాస్కర్, డి లలిత, భాటియా, మొహిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

పెద్దకొడప్‌గల్: పెద్దకొడప్‌గల్‌లో సెంట్రల్ లైటింగ్ పనులను శనివారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. రూ.3.30 కోట్లతో పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ వినోద్‌కుమార్, ఉప సర్పంచ్ విఠల్ పాల్గొన్నారు.

పిట్లం: పిట్లంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రూ.12 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వాసరి రమేష్, విజయ్, డీసీసీబీ చైర్మన్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి, నాయకులు జగదీశ్, కరీం, నర్సాగౌడ్, నవీన్, దేవేందర్ పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దళితబంధు కోసం ఆందోళన



సీతారాంపూర్‌లో ఆందోళన చేస్తున్న దళితులు

దోమకొండ: మండలంలోని సీతారంపూర్‌లో దళితబంధు కోసం శనివారం గ్రామానికి చెందిన దళితులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలో బీఆర్ఎస్ కుటుంబాలకు చెందిన వారికే దళితబంధు ఇస్తున్నారని అర్హులైన తమకు ఇవ్వడం లేదన్నారు. అర్హులను గుర్తించి దళితబంధు పథకం అందేలా చూడాలంటూ నినాదాలు చేశారు.

దళితబంధు ఇవ్వాలని ధర్నా

మద్నూర్(జుక్కల్): దళితులందరికి దళితబంధు ఇవ్వాలని లింబుర్‌కు చెందిన దళితులు డిమాండ్ చేశారు. డోంగ్లీ మండలంలోని లింబుర్‌లో పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామానికి చెందిన దళితులు ధర్నా ప్రారంభించారు. గ్రామంలోని దళితులందరికి పథకం అందించే వరకు ధర్నా కొనసాగుతుందని చెప్పారు.



లింబుర్‌లో ధర్నా చేస్తున్న దళితులు

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కౌన్సిలర్

కామారెడ్డి టౌన్: బీజేపీకి చెందిన కామారెడ్డి మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ సుతారి రవి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం కామారెడ్డిలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ బహిరంగ సభలో బీఆర్ఎస్‌లో చేరారు. అసెంబ్లీ ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డికి ఎంతో నమ్మకంగా ఉండే రవి ఇలా చేయడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రవి వాట్సాప్ స్టేటస్‌లో సైతం సభలో చేరిక సమయంతో పాటు సాయంత్రం వరకు కూడా 'నీ వెంటే నేనుంటా..నీవు మాకు ధైర్యం అంటూ' రమణారెడ్డి పాటతో కూడిన వీడియో స్టేటస్ ఉండటం గమనార్హం. వార్డు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరినట్లు రవి 'సాక్షి'తో తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కౌన్సిలర్ సుతారి రవి

కేటీఆర్ సభలో బీఎల్‌టీయూ నాయకుల నిరసన



పోలీస్ స్టేషన్‌లో బీఎల్‌టీయూ జిల్లా నాయకులు



సభలో బీఎల్‌టీయూ నాయకులపై దాడి చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన మంత్రి కేటీఆర్ కార్యకర్తల బహిరంగ సభలో బహుజన బీడీ కార్మిక సంఘం(బీఎల్‌టీయూ) నేతలు సాయికృష్ణ, ఆంజనేయులు తదితరులు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ప్రతీ బీడీ కార్మికులకి జీవన భృతి ఇవ్వాలని, పేదలందరికి డబుల్ బెడ్ ఇవ్వాలని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకున్నారు. స్టేజీపై నుంచి ఓ నేత వచ్చి వారితో వాదించారు. పలువురు వారిపై దాడి చేశారు. పోలీసులకు ప్లకార్డులను లాక్కుని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

దాడి చేయడం సిగ్గుచేటు

బీఆర్ఎస్ నాయకులు బీఎల్‌టీయూ నాయకులపై దాడి చేయడం సిగ్గు చేటని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు.

ఓపెన్ ప్రవేశాల గడువు పొడిగింపు

పెద్దకొడప్‌గల్: ఓపెన్ పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు అపరాధ రుసుంతో ఈ నెల 13 వరకు గడువు పొడిగించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9866343898 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సంక్షిప్తం

విద్యార్థులకు అభినందన

నస్రుల్లాబాద్: బాన్సువాడ జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నెమ్లి సర్పంచ్ గంగమణి అభినందించారు. ఆమె మాట్లాడుతూ నెమ్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి, నాలుగు బహుమతులు సాధించారన్నారు. హెచ్‌ఎం దుర్గాబాయి ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దోమకొండ: మండలంలోని అంచనూరు గ్రామానికి చెందిన దోమకొండ రాజయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందగా షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, రామస్వామిగౌడ్, గోపాల్‌రెడ్డి, సీతారాం పాల్గొన్నారు.

దుప్పట్లు, వంట సామగ్రి పంపిణీ

నిజాంసాగర్: జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు శనివారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు, వంట సామగ్రిని పంపిణి చేశామని సర్పంచ్ రవీపటేల్ తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు పేదలకు రెడ్‌క్రాస్ సంస్థ ఆదుకోవడంతో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు దస్తీరాం, ఉమాకాంత్,శివానంద్, విశ్వనాథ్ పటేల్, సంజీవ్‌రెడ్డి, శివరాజ్‌దేశాయ్ ఉన్నారు.

రైతు బీమా ప్రొసీడింగ్ అందజేత

పిట్లం: మండలంలోని తిమ్మనగర్ రైతు వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు విజయ్ పలువురికి రైతుబీమా ప్రొసీడింగ్‌లు అందజేశారు. తిమ్మనగర్‌కు చెందిన గొల్ల కిష్టయ్య, పల్లె రాజు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. రైతు సమితి మండలాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ సాయిరెడ్డి, సర్పంచ్ అనిత, పండరి, ముకుందరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాశ్వత అధ్యాపకులను నియమించాలి

బీబీపేట: బీబీపేటలోని ఇంటర్ కాలేజీలో శాశ్వత అధ్యాపకులను నియమించాలని కళాశాల విద్యార్థులు శనివారంప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రం అందజేశారు. కళాశాల ఏర్పాటు చేసి మూడు నెలలు గడుస్తున్నా శాశ్వత అధ్యాపకులు లేకపోవడంతో సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. రెండు వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు.

ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి

భిక్కనూరు: కామారెడ్డి జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించడం హర్షనీయమని డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి సంతోష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన భిక్కనూరులో మాట్లాడుతూ సౌత్‌క్యాంపస్‌లో ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి సన్మానం

నిజాంసాగర్/సదాశివనగర్/తాడ్వాయి: ఇటీవల విడుదలైన ఫలితాల్లో కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారిని పలు గ్రామాల్లో శనివారం సన్మానించారు. నిజాంసాగర్ మండలం దూప్‌సింగ్ తండాలో కడావత్ ప్రియాంక, కడావత్ నరేష్, ధరావత్ గంగాప్రసాద్‌ను సర్పంచ్ చెందర్ రాథోడ్ సన్మానించారు. తాడ్వాయికి చెందిన బోగ సాయికుమార్, దాసరి అరవింద్‌రెడ్డి, వడ్ల రవితేజ శాఖ గ్రంథాలయంలో ప్రిపేరై కొలువు సాధించారు. వీరిని గ్రంథాలయంలో సన్మానించారు. సదాశివనగర్‌కు చెందిన ఆస ఉపేందర్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య అభినందించారు.